జైలుకు వెళ్లొచ్చినా చోరీలు మానలేదు

- సెల్‌ఫోన్ల స్నాచింగ్, బైక్‌ల చోరీలు
- బంజారాహిల్స్ పరిధిలో ఇద్దరి అరెస్టు



ఒక్కొక్కరిపై డజనుకు పైగా క్రిమినల్ కేసులున్నాయి. ఒకరు రెండు సార్లు పీడీయాక్ట్ కింద జైలుకు వెళ్లగా, మరొకరు ఏడాది పాటు పీడీ యాక్ట్ కింద జైలులో ఉండొచ్చాడు. అయినా వారిలో మార్పు రాలేదు. డబ్బు కోసం ఇళ్లలో చోరీ చేయడంతో పాటు.. స్నాచింగ్‌లకు పాల్పడతారు. ఇటీవలే సెల్‌ఫోన్ స్నాచింగ్ కేసులో పోలీసులు ఇద్దరు పాత దొంగలను అరెస్టు చేశారు.

సయ్యద్ మాజీద్ బెంగాలీ



ఫయాజ్ ఖాన్

బంజారాహిల్స్, మే 21(ఆంధ్రజ్యోతి): బహదూర్‌పురాకు చెందిన హనీఫ్ క్యాబ్ డ్రైవర్. ఈనెల 19న తన కారులో బంజారాహిల్స్ రోడ్డు నంబర్-1 హయత్ ప్యాలెస్ సమీపంలోకి వచ్చాడు. వినియోగదారులు దిగాక మరో రైడ్ కోసం అక్కడే ఉండిపోయాడు. అలసటతో కొద్దిసేపు నిద్రపోయాడు. లేచి చూసుకునేసరికి కారు డెక్ మీద ఉన్న రెడ్ మీ సెల్‌ఫోన్ కనిపించలేదు. ఫోన్ చేసేందుకు ప్రయత్నించగా స్విచ్ఛాఫ్ వచ్చింది. హనీఫ్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలను పరిశీలించగా అందులో ఇద్దరు పాత దొంగల ఆనవాళ్లు కనిపించాయి. ఫస్ట్‌ల్యాన్సర్‌కు చెందిన సయ్యద్ మాజీద్ బెంగాలి అలియాస్ డాక్టర్, ఫయాజ్ ఖాన్‌గా గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా సెల్‌ఫోన్ చోరీ చేసింది వారేనని ఒప్పుకున్నారు. సయ్యద్ మాజీద్ బెంగాలిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 8, పంజాగుట్టలో 3, జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఓ కేసు నమోదు అయింది. ఇవన్నీ చోరీ కేసులే కావడం గమనార్హం. ఇతడిపై పోలీసులు రెండు సార్లు పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించారు. ఫయాజ్ ఖాన్‌పై బంజారాహిల్స్ ఠాణాలో 5, నాంపల్లిలో రెండు, హుమాయున్‌నగర్, రెండు, గాంధీనగర్‌లో ఓ కేసు నమోదు అయింది. పీడీయాక్ట్‌పై జైలుకు కూడా వెళ్లొచ్చాడు. ఇటీవలే ఏడాది వరకు తాము ఎటువంటి నేరాలు చేయమని ఎన్నికల ముందర బైండోవర్ కూడా అయ్యారు. కానీ వీరితీరు మాత్రం మారలేదు. నిందితుల వద్ద మొబైల్ ఫోన్ సీజ్ చేసి నిందితులు రిమాండ్‌కు తరలించినట్టు బంజారాహిల్స్ డివిజన్ ఏసీపీ శ్యామల వెంకటరెడ్డి తెలిపారు.

బంజారాహిల్స్‌లో సెల్‌ఫోన్ స్నాచింగ్

గుర్తు తెలియని దుండగులు పాదచారి చేతిలో నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోయారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్-7లో నివాసముండే ఆటోజు సెన్‌గుప్తా హోటల్‌లో వెయిటర్. మంగళవారం ఉదయం విధులు ముగించుకొని నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు వెనుక నుంచి వచ్చి రూ. పదివేలు విలువ చేసే సెల్‌ఫోన్ లాక్కొని పారిపోయారు. ఆటోజు సెన్‌గుప్తా ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాష్‌రూమ్‌లోకి వెళ్లొచ్చేలోపు చోరీ

యూసుఫ్‌గూడ: వాష్‌రూమ్‌లోకి వెళ్లొచ్చేలోపు గదిలోని వస్తువులన్నీ మాయమైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతికి చెందిన శ్రవణ్ కుమార్ అంకెమ్ నగరంలోని ఎల్లారెడ్డిగూడ హబీబ్‌బాగ్‌లో నివాసముంటూ చదువుకుంటున్నాడు. ఈనెల 20వ తేదీ తన గదిలో వాష్ రూమ్‌కి వెళ్లొచ్చేలోపు తన గదిలోని ల్యాప్‌టాప్, ఐపాడ్, లెనోవా ట్యాబ్, రూ. 6వేలు నగదు కనిపించలేదు. దీంతో శ్రవణ్‌కుమార్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఖైరతాబాద్‌లో ముగ్గురు అరెస్టు

ఖైరతాబాద్, మే 21(ఆంధ్రజ్యోతి): జల్సాలకు అలవాటు పడి సెల్‌ఫోన్లను స్నాచింగ్ చేస్తూ ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ముగ్గురు యువకులను ఖైరతాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఏసీపీ సంజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసులు ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ వద్ద మంగళవారం వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పద స్థితిలో ద్విచక్రవాహనంపై ముగ్గురు యువకులు తప్పించుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వాహనంలో కొన్ని సెల్ ఫోన్లను ఉండడంతో పోలీసులు వారిని విచారించగా, ఆ వాహనంతో పాటు మరో నాలుగు ద్విచక్రవాహనాలు దొంగిలించినట్టు అంగీకరించారు. జల్సాలకోసం తాము సెల్‌ఫోన్లను స్నాచింగ్ చేస్తామని ఒప్పుకున్నారు. వారి నుంచి 5 ద్విచక్ర వాహనాలు, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు జియాగుడ కుల్సుంపురాకు చెందిన గోపీ అఖిల్ కుమార్(19), ఉప్పర్‌పల్లి చరణ్(25), పవార్ నితిన్ రావు(19)గా గుర్తించారు. వీరిపై నగరంలోని పలు పోలీస్‌స్టేషన్లలో 10 కేసులున్నాయని గుర్తించి అరెస్టు చేశారు. నిందితులందరూ ఒకే ప్రాంతానికి చెందిన మిత్రులని, సరదాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. కేసు విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన డీఐ రామలింగారెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, డీఎస్ఐ మధుసూదన్‌ను సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంష్ యాదవ్ అభినందించారు.



పోలీసుల అదుపులో నిందితులు, స్వాధీనం చేసుకున్న బైక్‌లు, సెల్‌ఫోన్లు

క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామంటూ మోసం



యూసుఫ్‌గూడ, మే 21(ఆంధ్రజ్యోతి): క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని ఫోన్ చేసి ఆన్‌లైన్‌లో మోసానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎల్లారెడ్డిగూడ మధుబన్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే ప్రీతి రాణా ప్రైవేట్ ఉద్యోగి. ఆమెకు ఇండస్‌ఇండ్ బ్యాంకు క్రెడిట్ కార్డు ఉంది. ఈమెకు 9-1-2024లో ఓ ఫోన్ వచ్చింది. ఇండస్‌ఇండ్ బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని, మీ క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని చెప్పారు. ఆమె మొదట వారిని నమ్మలేదు. వారికి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అదే రోజు సాయంత్రం ఒక వ్యక్తి ఇండస్‌ఇండ్ బ్యాంకు ఉద్యోగినని వాట్సప్‌లో తన ఐడీ కార్డు పెట్టాడు. దీంతో ఆమె నిజమనుకొని క్రెడిట్‌కార్డు లిమిట్ పెంచేందుకు కార్డు వివరాలు చెప్పింది. వెంటనే రూ.16,600, రూ.19,600 కార్డు నుంచి వాడినట్టు మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఆమె ఇది మోసమని గ్రహించి వెంటనే ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేసింది. కానీ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలనే ఆలోచన రాక ఆలస్యం చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈఎమ్ఐలో ట్యాబ్‌లు ఇప్పిస్తానని..

యూసుఫ్‌గూడ: ఈఎంఐలో తక్కువకు ట్యాబ్‌లు ఇప్పిస్తానని క్రెడిట్‌కార్డు వివరాలు తీసుకుని ఓ వ్యక్తి మోసానికి పాల్పడ్డాడు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎల్లారెడ్డిగూడ పడాల రామిరెడ్డి కాలేజీ సమీపంలో నివాసముండే బోయల్ల ఆంజనేయులు కోకోనట్ వ్యాపారం చేస్తుంటాడు. ఇతడికి 28-3-2024లో వెంకట్ బండారి అలియాస్ వెంకటేష్ అనే వ్యక్తి వాట్సప్‌లో మెసేజ్ పెట్టాడు. తరువాత ఫోన్ చేసి బైజూస్ ఏజెంట్‌నని, తక్కువ ధరకు ట్యాబ్‌లు ఈఎమ్ఐలో ఇప్పిస్తానని చెప్పాడు. ఆంజనేయులు ఆసక్తి చూపడంతో అదే రోజు వచ్చి అతడి వద్ద ఆధార్‌కార్డు, పాన్‌కార్డుతో పాటు ఐసీఐసీఐ క్రెడిట్‌కార్డు వివరాలు తీసుకొని వెళ్లాడు. కొద్దిరోజుల తరువాత అతని క్రెడిట్ కార్డు నుంచి రూ. 66,111 బైజూస్‌కి క్రెడిట్ అయినట్టు మెసేజ్ వచ్చింది. వెంటనే వెంకటేష్‌కు ఫోన్ చేయగా స్పందించలేదు. దీంతో బంజారాహిల్స్‌లోని బైజూస్ కార్యాలయానికి వెళ్తే ఆ కార్యాలయం చాలా కాలం క్రితం మూసివేశారని తెలిసింది. దీంతో ఎన్‌సీఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలనే విషయంపై అవగాహన లేకపోవడతో ఆలస్యంగా మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ వైద్యుల అరెస్టు


యూసుఫ్‌గూడ, మే 21 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా వైద్యం చేస్తున్న నకిలీ వైద్యులను బోరబండ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బోరబండ ఎస్ఆర్ఆర్ పురంలో రాజమౌళి అనే వ్యక్తి వెంకటేశ్వర క్లినిక్ నిర్వహిస్తున్నాడు. ఎం.ఉదయ్‌కుమార్ అనే వ్యక్తి ఏయు హెల్త్‌కేర్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. గత నెల తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ విజిలెన్స్ తనిఖీలలో ఈ నకిలీ వైద్యులపై అనుమానం వచ్చి విచారించారు. వీరి వద్ద ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేవని, ఈ నెల 16వతేది బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తనిఖీలు నిర్వహించగా వారి వద్ద ఎలాంటి పత్రాలు లేకుండా వైద్యం చేస్తున్నాని, వారిని అరెస్ట్ చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేలంగి నరసింహారావుకు దాసరి పురస్కారం



రేలంగి నరసింహారావును సత్కరిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, మే 21 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, దాసరి నారాయణరావులు తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయులని వక్తలు అభివర్ణించారు. మంగళవారం రవీంద్రభారతిలో సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఫౌండేషన్, శ్రీభారతి మ్యూజిక్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్, ఏఎన్నాఆర్, కృష్ణ, దాసరి నారాయణరావులకు స్వరనీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావుకు దాసరి నారాయణరావు పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా హాజరై పురస్కార గ్రహీత రేలంగి నరసింహారావును ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఎన్టీఆర్, ఏఎన్నార్, దాసరిలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో సీల్‌వెల్ అధినేత బండారు సుబ్బారావు, సీనియర్ జర్నలిస్టు మహ్మద్ రఫీ, కుసుమ భోగరాజు, రామకృష్ణ, గాయని వేమూరి మంజుల పాల్గొన్నారు. సభకు ముందు ప్రముఖ గాయని ఆమని నేతృత్వంలో నిర్వహించిన సీల్‌వెల్ సుస్వరాలు ప్రేక్షకుల్ని అలరించాయి. చక్కటి గీతాలాపనతో సినీ ప్రముఖులకు స్వరనీరాజనం పలికారు.



మహాబోధి బుద్ధవిహార్

మహాబోధి బుద్ధవిహార్‌లో రేపు బుద్ధ జయంతి

చిలకలగూడ, మే 21(ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి, మహేంద్రహిల్స్‌లోని మహాబోధి బుద్ధవిహార్‌లో గురువారం బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆధ్యాత్మికవేత్త ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో 2003లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బౌద్ధ భిక్షువు దలైలామా మహాబోధి బుద్ధవిహార్‌ను లాంచనంగా ప్రారంభించారు. మూడంతస్థుల్లో దీనిని నిర్మించారు. లిఫ్ట్, విశాలమైన పార్కింగ్ సౌకర్యాలు ఉన్నాయి. రోజూ ఉదయం 7 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం ఐదు నుంచి 8 గంటల వరకు తెరిచి ఉంటుంది. ప్రవేశ రుసుము లేదు. ఇక్కడ ధ్యానం, బుద్ధ ప్రవచనాలు నిర్వహిస్తారు. పర్వదినాలు, పండుగ వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. దేశ, విదేశాల నుంచి బౌద్ధులు ఇక్కడికి వస్తుంటారు. ధ్యానం చేసుకోవడానికి ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయి.

వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి

వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని విహార్ ప్రతినిధి చేతన్ తెలిపారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని, పుస్తకావిష్కరణకు, సందేశం అందించటానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. భక్తుల కోసం వసతులు ఏర్పాటుచేసినట్టు తెలిపారు.



చర్చా కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్త చాన్

స్టెమ్‌సెల్ చికిత్సతో విప్లవాత్మక మార్పులు!

- శాస్త్రవేత్త డాక్టర్ మైక్ చాన్

హైదరాబాద్ సిటీ, మే 21(ఆంధ్రజ్యోతి): స్టెమ్‌సెల్ చికిత్సతో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని శాస్త్రవేత్త, స్టెమ్‌సెల్స్, ఇమ్యునాలజీ, రీసెర్చ్ మెడిసన్ రచయిత, ఈడబ్ల్యుబీజీ ఫౌండర్ ప్రొఫెసర్ డాక్టర్ మైక్ చాన్ పేర్కొన్నారు. వ్యక్తి ఆరోగ్య పరిస్థితులకు తగినట్టుగా ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. యూరోపియన్ వెల్‌నెస్ బయోమెడికల్ గ్రూప్ (ఈడబ్ల్యుబీజీ) మంగళవారం గచ్చిబౌలిలోని ఐఐటీ క్యాంపస్‌లో విద్యార్థులతో చర్చా కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా చాన్ మాట్లాడుతూ.. వ్యక్తుల అవసరాలను గుర్తించి అందుకనుగుణంగా చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఐఐటీ విద్యార్థులు, సినీ నిర్మాత ఏ.ఎం. రత్నం, జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, ఈడబ్ల్యుబీజీ భారత్ సైంటిఫిక్ రీసెర్చ్ డైరెక్టర్, సీఈఓ డాక్టర్ రవితేజ అల్లం, సీనియర్ మెడికల్ ఎడ్వైజర్ ప్రొఫెసర్ ఓల్గా నిశాకుమై పాల్గొన్నారు.

అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

యూసుఫ్‌గూడ, మే 21 (ఆంధ్రజ్యోతి): బోరబండ గురుకుల బాలుర, బాలికల పాఠశాల, కళాశాలలో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు పాఠాలను బోధించడానికి అతిథి ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ పి.వేణుగోపాల్ రెడ్డి మంగళవారం తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, సంస్కృతం, భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం, వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం సబ్జెక్ట్‌ల్లో విద్యార్థులకు ఇంగ్లిష్‌లో పాఠాలను బోధించాలన్నారు. అభ్యర్థులు పోస్టుగ్రాడ్యేయేట్ పూర్తి చేసి బీఎడ్ పాస్ అయిన వారు ఈ నెల 30 వరకు పాఠశాల్లో దరఖాస్తులు ఇవ్వాలన్నారు. వివరాల కోసం 98665 59678, 98665 59679 సంప్రదించాలన్నారు.

'కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలి'

బర్కత్‌పుర, మే 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 11 యూనివర్సిటీల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ (సీ) తెలంగాణ స్టేట్ డిమాండ్ చేసింది. 7వ వేతన సవరణను అమలు చేయాలని కోరింది. మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏ.పరుశురామ్, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఢీకొండ తిరుపతి, డాక్టర్ నిరంజన్, వర్కింగ్ ప్రెసిడెంట్లు డాక్టర్ జితేందర్‌రెడ్డి, కరుణాకర్ మాట్లాడారు. రాష్ట్రంలో 1500 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు 25 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నారని, వారికి జూనియర్ కళాశాల లెక్చరర్ల కంటే తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని వారు ఆరోపించారు. తమ సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొందని, సీఎం రేవంత్‌రెడ్డి న్యాయం చేయాలని వారు కోరారు. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ భీమయ్య, డాక్టర్ శ్యామ్‌సుందర్, డాక్టర్ రామకృష్ణయ్య పాల్గొన్నారు.

టీజేఎస్ గ్రేటర్ ఉపాధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి

రాంనగర్, మే 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు పులిరెడ్డి జైపాల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరాం ప్రకటించి మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి రాంనగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ... ముషీరాబాద్ నియోజకవర్గంలో పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానన్నారు. పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.

మానసిక వేదనతో మహిళ ఆత్మహత్య

యూసుఫ్‌గూడ, మే 21(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో పాటు పిల్లల భవిష్యత్తుపై బెంగతో మానసిక వేదన చెందిన మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన అరుణ, రమేష్ దంపతులు. వీరు కొంతకాలంగా కార్మికనగర్‌లో నివాసం ఉంటున్నారు. అరుణ హౌస్‌కీపింగ్. రమేష్ పెయింటర్. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్నేళ్లుగా అరుణకు అనారోగ్యం కారణాల వల్ల బాధపడుతూ పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెందుతూ ఉండేది. అయితే ఈనెల 12వ తేది భర్త రమేష్ ఓటు వేసేందుకు శ్రీకాకుళం వెళ్లాడు. ఈనెల 20వతేది రాత్రి విధుల నుంచి 7.55గంటలకు ఇంటికి వచ్చిన అరుణ ఇంట్లోకి వెళ్లి చీరతో ఉరి వేసుకుంది. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే అరుణ మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యం

ఖైరతాబాద్ తుమ్మలబస్తీలో వృద్ధుడు, లక్ష్మీనర్సింహనగర్‌లో విద్యార్థిని అదృశ్యమయ్యారు. ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో కేసులు దర్యాప్తులో ఉన్నాయని పోలీసులు తెలిపారు.



రాయులు

ఖైరతాబాద్, మే 21(ఆంధ్రజ్యోతి): నగరంలో ఉంటున్న కూతురు వద్దకొచ్చిన ఓ వృద్ధుడు కనిపించకుండా పోయాడు. ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన పి.రాయులు (62) ఖైరతాబాద్ తుమ్మలబస్తీలో నివాసముంటున్న తన కూతురు వద్దకు వచ్చాడు. ఈనెల 19న బీడీ తాగి వస్తానని కూతురుకు చెప్పి బయటకు వెళ్లిన రాయులు తిరిగి రాలేదు. అంతటా విచారించినా కనిపించకపోగా తన సొంత గ్రామానికి కూడా వెళ్లకపోవడంతో కుమారుడు భీమేష్ ఖైరతాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఆచూకీ తెలిసిన వారు తనకు, పోలీస్‌స్టేషన్‌లోగాని సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు. రాయులు ఆచూకీ తెలిసిన వారు ఫోన్ నంబరు 87126 65185కు సమాచారం ఇవ్వాలని ఏఎస్ఐ తెలిపారు.

లక్ష్మీనర్సింహనగర్‌లో విద్యార్థిని..

బంజారాహిల్స్, మే 21(ఆంధ్రజ్యోతి): బయటకు వెళ్లిన విద్యార్థిని అదృశ్యమైంది. యూసుఫ్‌గూడ లక్ష్మీనర్సింహనగర్‌లో నివాసముండే డి.రాణికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె ప్రవళిక పదో తరగతి చదువుతోంది. ఈ నెల 18న స్నేహితురాలి జన్మదిన వేడుకకు వెళ్తానని ప్రవళిక తల్లికి చెప్పింది. దీనికి తల్లి నిరాకరించి బయటకు వెళ్లింది. తిరిగొచ్చేసరికి ప్రవళిక ఇంట్లో లేదు. జన్మదిన వేడుకలకు వెళ్లి ఉంటుందని భావించింది. సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. ఇంట్లో తనిఖీ చేయగా తులంన్నర బంగారు చెవి కమ్మలు, ఏడువేల నగదు, ఆదార్ కార్డులు కనిపించాలేదు. దీంతో రాణి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతాంగ సమస్యలపై ఐక్య పోరాటానికి సిద్ధం కావాలి



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, సాగర్

రాంనగర్, మే 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభం ఎదుర్కొంటుందని, ఈ నేపథ్యంలో రైతాంగ సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, టి.సాగర్ పిలుపునిచ్చారు. మంగళవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం విస్తృత రాష్ట్రకమిటీ సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 2020-21 నుంచి వ్యవసాయ ప్రణాళిక ప్రకటించడం గానీ, ఆన్‌లైన్‌లో పెట్టడం గానీ చేయడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రతియేటా 4, 5లక్షల ఎకరాలలో కల్తీ విత్తనాల వల్ల పంటలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, అరిబండి ప్రసాదరావు, పి.జంగారెడ్డి, బొంతల చంద్రారెడ్డి, వి.వెంకటేశ్వర్లు, మాదినేని రమేష్, ప్రమీల, వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శులు శోభన్, బాలకృష్ణ, రాంబాబు, సత్యనారాయణ, బాబు, సత్తిరెడ్డి, వెంకటేష్, బాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రాంచందర్, వాసుదేవరెడ్డి, అంజిలయ్య పాల్గొన్నారు.

ముగిసిన సాయిబాబా 20వ వార్షిక ఉత్సవాలు



లక్ష పుష్పాలతో అలంకృతుడైన సాయిబాబా మూల విరాట్

అమీర్‌పేట, మే 21 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట హనుమాన్ ఆలయంలో ఈ నెల 18న ప్రారంభమైన సాయిబాబా 20వ వార్షిక ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. త్రైమాహ్నిక దీక్షతో వైభవంగా ఉత్సవాలను నిర్వహించారు. సోమవారం రాత్రి దత్తాత్రేయ అనఘాదేవి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు సాయిబాబాకు అభిషేకం అలంకరణ, 10 గంటలకు లక్షపుష్పార్చన, మంగళహారతి, మంత్రపుష్పం, 11 గంటలకు పూర్ణాహుతి, 12 గంటలకు దాతలకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణతో పాటు పంచసూక్తల హోమం, మండప దేవతాహోమ కార్యక్రములు, జయది బ్రహ్మ విసర్జన, మహా పూర్ణహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం 7 గంటలకు పల్లకి సేవ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ విఠలయ్య, సిబ్బంది సతీష్ కుమార్, వెంకట్రావ్, లక్ష్మీమణి, అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, నరహరి శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



పంజాగుట్ట, మే 21(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ బానోతు చరణ్ సింగ్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు 11 కేవీ ఈఎస్ఐ స్టాఫ్ క్వార్టర్స్ ఫీడర్ పరిధిలో, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 11 కేవీ డీ.కే రోడ్ ఫీడర్ పరిధిలో, మధ్యాహ్నం 2 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 వరకు 11 కేవీ విద్యుత్ టవర్స్ ఫీడర్ పరిధిలో, మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు 11 కేవీ బాపునగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

- బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు 11 కేవీ ల్యాసీడ్ ఆస్పత్రి, ఏజీ కాలనీ ఫీడర్ల పరిధిలోని, మధ్యాహ్నం 1.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 11 కేవీ సాగర్ సొసైటీ, వెంగళరావునగర్ ఫీడర్ల పరిధిలో, మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11కేవీ లుంబిని మాల్, లక్ష్మీనగర్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

అమీర్‌పేట, మే 21(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతిని అమీర్‌పేటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస రావు పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, గోదాస్ నవీణ్, నరేష్, సాయిగౌడ్, సత్యనారాయణ యాదవ్, భాస్కర్‌గుప్తా పాల్గొన్నారు.



అమీర్‌పేటలోని పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

యూసుఫ్‌గూడ: రాజీవ్‌గాంధీ చేసిన సేవలను దేశ ప్రజలు నేటికీ మరువ లేరని మాజీ డిప్యూటీ మేయర్ సతీ మణి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హబీబాసుల్తానా అన్నారు. బోరబండ బస్టాప్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. భారతదేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసింది రాజీవ్‌గాంధీ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బోరబండ బస్టాప్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హబీబాసుల్తానా

ఎర్రగడ్డ: ఎర్రగడ్డ, హేమావతి నగర్, మోతీనగర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల రవిగౌడ్ తదితరులు మంగళవారం రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షులు మొహమ్మద్ మొహసిన్ ఖురేషి, ఎర్రగడ్డ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎర్ర కృష్ణ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్, రమేష్ నాయక్, మధుగౌడ్, శశికుమార్, హనుమంతు, యాకమ్మ, చిన్న పాల్గొన్నారు.



ఎర్రగడ్డలో రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు రవిగౌడ్, ఇతర నాయకులు



బాలుడిని చేరదీసిన ఆర్పీఎఫ్ పోలీసులు

తప్పిపోయిన బాలుడు

ప్రభుత్వ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ హోంకు తరలింపు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం నెంబరు 1లో ఒంటరిగా వున్న 12 ఏళ్ల బాలుడిని సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఎస్సై వెంకట్‌రెడ్డి, మహిళా కానిస్టేబుల్ వైశాలిలు బాలుడిని చేరదీశారు. బాలుడి నుంచి తల్లిదండ్రుల వివరాలు సేకరించేందుకు ప్రయత్నించారు. బాలుడిని కాచిగూడ ప్రభుత్వ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ హోంకు తరలించారు.

-సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆంధ్రజ్యోతి

ప్రయాణికురాలికి బ్యాగు అందజేత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మే 21 (ఆంధ్రజ్యోతి): కర్నూల్ జిల్లా, కల్లూరు గ్రామానికి చెందిన విజయకుమారి మంగళవారం నాంపల్లి రైల్వే స్టేషన్‌లో తన బ్యాగు కనిపించకపోవడంతో వెంటనే ఆర్పీఎఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో ఆర్పీఎఫ్ ఎస్‌ఐ బిక్షపతితోపాటు ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు రైల్వే స్టేషన్‌లో బ్యాగు కోసం తనిఖీ చేయగా ప్లాట్‌ఫాంపైన ఉండడంతో బ్యాగును స్వాధీనం చేసుకుని ప్రయాణికురాలు విజయకుమారికిఅప్పగించారు.

భార్యాభర్తల గొడవ భర్త ఆత్మహత్య

బోయినపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): భార్యా భర్తల మధ్య గొడవతో మనస్థాపం చెందిన భర్త ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి బృందావన్ కాలనీలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ నాగేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్‌కు చెందిన కరణ్ చలొనే బతుకుదెరువు కోసం ఐదు సంవత్సరాల క్రితం తన భార్య విమలతో కలిసి నగరానికి వచ్చారు. ఈ క్రమంలో ఓల్డ్ బోయినపల్లిలోని బృందావన్ కాలనీలో గల భావన అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గత కొన్నిరోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. అయితే సోమవారం కూడా భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి. అనంతరం భార్య రోజులాగే ఇళ్లలో పనిచేయడానికి వెళ్ళిపోయింది. అయితే రాత్రి ఇంటికి వచ్చిన భార్య ఇంట్లోకి వెళ్లిచూసేసరికి భర్త ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. దీంతో ఖంగుతిన్న భార్య ఇరుగుపొరుగు వారిసహాయంతో కిందకు దించి హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. కరణ్‌చలొనే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బోయినపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): బంధువులను కలవడానికి వెళ్తున్న ఓ వృద్ధుడికి రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో చికిత్స పొందుతూ వృద్ధుడు మంగళవారం మృతి చెందాడు. ఈ ఘటనపై ఎస్‌ఐ నాగేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం అమీనాపూర్‌కు చెందిన షేక్ హుసేన్ సాహెబ్ (60) తన బంధువు షేక్ చిన్న సాహెబ్‌తో కలిసి ఆదివారం మధ్యాహ్నం సమయంలో బోయినపల్లి మీదుగా తన యాక్టివా బైక్ టీఎస్ 08 జెక్యూ7860పై బోయినపల్లి మీదుగా అల్వాల్‌లోని బంధువులను కలవడానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో శ్రీలత గార్డెన్ వద్దకు రాగానే వారు ప్రయాణిస్తున్న బైక్ అదుపుతప్పి కిందపడింది. ఈ ఘటనలో షేక్ హుస్సేన్ సాహెబ్‌కి తీవ్రగ గాయాలు కాగా, షేక్ చిన్నసాహెబ్‌కు స్వల్ప గాయాలు కావడం జరిగింది. రెండురోజులుగా చికిత్స పొందుతున్న షేక్ హుస్సేన్ సాహెబ్ మంగళవారం మృతి చెందినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. దీంతో మంగళవారం బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి మహిళ మృతి

రాంగోపాల్ పేట్, మే 21 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనంపై నుండి కిందపడి మహిళ మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన సెక్రటేరియట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం రసూల్ పురాకు చెందిన ఫయాజ్, ఫాతిమాలు భార్యభర్తలు. వీరికి ఇదరు సంతానం అన్నారు. కాగా దంపతులు ఇద్దరు తమ ఇద్దరు పిల్లలతో కలిసి సోమవారం మధ్యాహ్నం నెక్లెస్ రోడ్డుకు వచ్చారు. ద్విచక్ర వాహనంపై వేగంగా వెళుతుండగా దారిలో ఉన్న స్పీడ్ బ్రేకర్ గమనించక పోవడంతో వాహనం ఒక్కసారి ఎగరడం వల్ల వాహనంపై వెనకాల కూర్చున్న ఫాతిమా ఎగిరి అదుపుతప్పి కింద పడింది. వెంటనే ఆమెను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మంగళవారం పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.



కాలేజీ ప్రిన్సిపాల్‌కు ఏడాది కాలేజీ ఫీజు చెల్లించిన రశీదును చూపుతున్న డాక్టర్ సారా

నిరుపేద విద్యార్థినికి డాక్టర్ సారా చేయూత

అడ్డగుట్ట, మే 21 (ఆంధ్రజ్యోతి): నిరుపేద విద్యార్థిని కాలేజీ ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నందున సికింద్రాబాద్‌కు చెందిన సాయినందితకు సెవెన్‌రేస్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ సారా చేతుల మీదుగా కాలేజీ ప్రిన్సిపల్‌కు ఏడాది ఫీజు చెల్లించారు. తండ్రి లేకపోవడం, తల్లి పనిచేస్తూ జీవనం సాగిస్తున్న సాయి నందితకు డాక్టర్ సారా కాలేజీ ఫీజు చెల్లించి ఆర్థికంగా సాయపడ్డారు.

వంతెన ప్రహరీ లేక అవస్థలు

నాలాలో పడుతున్న జీవాలు, పిల్లలు, వృద్ధులు



ప్రమాదకరంగా, చెత్త చెదారానికి అడ్డాగా మారిన బ్యాంక్ కాలనీలోని వర్షపు నీటి కాలువ

మారేడుపల్లి, మే 21(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు నాలుగో వార్డు పరిధిలోని, మారేడుపల్లి బ్యాంక్ కాలనీలో 8 సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు కాలనీ మధ్యలో ఉన్న వంతెన ప్రహరీ గోడ కొట్టుకుపోయింది. దీంతో నాలాలో జంతువులు, గేదెలు పడి ప్రమాదానికి గురయ్యాయి. అదేవిధంగా కాలనీలో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు వారివారి నివాసాలకు వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. నడిచే దారిలోనే ప్రహరీగోడ కూలి ప్రమాదకరంగా మారి ఉంది. ఆ పక్కనే క్రీడాకారుల శిక్షణా కేంద్రం నిర్వహిస్తున్నారు. పిల్లలు ఆడుకునేసమయంలో అందులో పడే అవకాశం ఉంది. దీంతోపాటు కాలనీ పరిసర ప్రాంతవాసులు ఓపెన్ నాలా కూలిపోయిన స్థలంలో చెత్తచెదారం వేస్తూ అడ్డాగా మార్చేశారు. దీనికారణంగా ఈ ప్రాంతమంతా దుర్వాసనతో అపరిశుభ్రంగా మారింది.

వరద నీటి ప్రవాహానికి కూలిన ఓపెన్ నాలా వంతెన గోడను నిర్మించే విషయంలో కంటోన్మెంట్ బోర్డు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ పొంతనలేని సమాధానం చెబుతూ మాటలు దాటవేస్తున్నారని ఆరోపించారు. వంతెన వర్షం నీటి ప్రవాహానికి కూలిపోయిన ప్రహరీ గోడను వెంటనే నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు

కొన్ని సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాల వరద నీటి ప్రవాహానికి కాలనీ మధ్య నుంచి వెళ్ళే ఓపెన్ వర్షపు నీటి భారీ కాలువ వంతెన కూలిపోయింది. దీంతో ఆ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. ఇదే ఆసరాగా చేసుకున్న కొందరు స్థానికులు అక్కడ చెత్తను వేస్తూ డంపింగ్ యార్డ్‌గా మార్చేశారు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి పలు మార్లు తీసుకువెళ్ళినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సమస్యను గుర్తించి వెంటనే కూలిన వంతెన గోడను నిర్మించాలని కోరుతున్నాము. తాము పన్నులు చెల్లిస్తున్నప్పటికీ మొరపెట్టుకున్నసమస్యలను పరిష్కరించడంలో అధికారులు అశ్రద్ధ చూపుతున్నారని విమర్శించారు.



- వీరేశం, సిండికేట్ బ్యాంక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్

రోడ్లపైనే మురుగునీరు

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 6వ వార్డు స్పెన్సర్ సూపర్ మార్కెట్ నుంచి సీతారాంపురం వైపునకు వెళ్ళే రోడ్డులో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతోంది. ఈ ప్రాంతంలోని కొన్ని ఇళ్ల సెప్టిక్ ట్యాంకుల ద్వారా మరికొంత నాలాకు సంబంధించిన మ్యాన్‌హోల్స్‌లోని నీరు బయటకు వస్తూ దుర్వాసనను భరించలేకపోతున్నామని స్థానికులు అంటున్నారు. మురుగు నీటితో దోమల ఉధృతి పెరిగి రోగాలబారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు రోడ్డుపైకి రాకుండా మళ్ళించాలని, లేదా ఈ ప్రాంతంలో మ్యాన్‌హోల్స్‌కు మరమ్మతులు చేయాలని, అంతేకాకుండా రోడ్డు ఎత్తు పెంచాలని స్థానికులు కంటోన్మెంట్ బోర్డు అధికారులను కోరుతున్నారు.



భవానీనగర్ కాలనీలో నిలిచిన మురుగునీరు



మారుతీ అపార్ట్‌మెంట్ ముందు నిలిచిన మురుగునీరు

పైపైనే పూడికతీత.. ఇలాగైతే ఎలా?

బోయినపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి ప్రాంతంలో నాలాల పూడికతీత పనులు పైపైన జరుగుతున్నాయి. పర్యవేక్షించేవారు లేకపోవడంతో అడుగుభాగంలో పేరుకుపోయిన మట్టి, ఇతర వ్యర్థాలు ముట్టుకోవడంలేదు. పైన ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తచెదారాన్ని తీసేస్తున్నారు. పూడికతీత పనులపై కంటోన్మెంట్ బోర్డు ఇంజనీర్లు పర్యవేక్షణ కరవడింది. ఇంజనీరింగ్ ప్రజారోగ్య విభాగాల క్షేత్రస్థాయి ఉద్యోగులు దగ్గర ఉండి పనులు చేయించాలని బోర్డు సీఈవో ఆదేశాలు చేస్తున్నా సంబంధిత అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పనులు జరిగే ప్రాంతంలో కనిపించడంలేదు. కొందరు గుత్తేదారులు ఇష్టానుసారంగా పూడికతీత పనులు చేస్తున్నారని కొందరు స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిస్థితి మారడంలేదు. ఇలాగైతే గతయేడాది మాదిరిగానే రామన్నకుంట చెరువు చుట్టుపక్కల కాలనీలకు ముంపు సమస్య తప్పదని స్థానిక ప్రజలు భయపడుతున్నారు. రామన్నకుంటలోకి ఇప్పటికే మురుగునీరు వచ్చి చేరుతుంది. దీనికితోడు వర్షం పడిందంటే గణేష్‌నగర్, సీతారాంపురం, భవానీ నగర్, శివాలయం వీధులతోపాటు పలు కాలనీలలో ఇళ్లలోకి నీరుచేరి ఇబ్బందులు తప్పవని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు సరైన పద్ధతిలో పూడికతీత పనులు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం బోయినపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, కాంగ్రెస్ నాయకుడు ముప్పిడి మధుకర్

- బోయినపల్లి, ఆంధ్రజ్యోతి



మారేడుపల్లిలో మంగళవారం రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు, సి.సంతోష్ యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు రషీద్, శివ, వేణుచారి, శ్రీకాంత్, వంశీ అఖిల్, ఇమ్రాన్, పాల్గొన్నారు.

- మారేడుపల్లి, ఆంధ్రజ్యోతి

స్టెమ్‌సెల్ చికిత్సతో విప్లవాత్మక మార్పులు

- శాస్త్రవేత్త డాక్టర్ మైక్ చాన్

హైదరాబాద్ సిటీ, మే 21 (ఆంధ్రజ్యోతి): స్టెమ్‌సెల్ చికిత్సతో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని శాస్త్రవేత్త, స్టెమ్‌సెల్స్, ఇమ్యునాలజీ, రీసెర్చ్ మెడిసన్ రచయిత, ఈడబ్ల్యుబీజీ ఫౌండర్ ప్రొఫెసర్ డాక్టర్ మైక్ చాన్ పేర్కొన్నారు. వ్యక్తి ఆరోగ్య పరిస్థితులకు తగినట్లుగా ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. యూరోపియన్ వెల్‌నెస్ బయోమెడికల్ గ్రూప్ (ఈడబ్ల్యుబీజీ) మంగళవారం గచ్చిబౌలిలోని ఐఐటీ క్యాంపస్‌లో విద్యార్థులతో చర్చా కార్యక్రమం నిర్వహించింది. ఈసందర్భంగా చాన్ మాట్లాడుతూ వ్యక్తుల అవసరాలను గుర్తించి అందుకనుగుణంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఐటీ విద్యార్థులు, సినీ నిర్మాత ఏ.ఎం. రత్నం, జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి బొలిశెట్టి సత్య నారాయణ, ఈడబ్ల్యుబీజీ భారత్ సైంటిఫిక్ రీసెర్చ్, డైరెక్టర్, సీఈఓ డాక్టర్ రవితేజ అల్లం, సీనియర్ మెడికల్ ఎడ్వైజర్ ప్రొఫెసర్ ఓల్గా నిశాకుమై పాల్గొన్నారు.



చర్చా కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్త చాన్



మహాబోధి బుద్ధవిహార్

మహాబోధి బుద్ధవిహార్‌లో రేపు బుద్ధ జయంతి వేడుకలు

చిలకలగూడ, మే 21 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి, మహేంద్రహిల్స్‌లోని మహాబోధి బుద్ధవిహార్‌లో గురువారం బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆధ్యాత్మికవేత్త ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో 2003లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బౌద్ధ భిక్షువు దలైలామా మహాబోధి బుద్ధవిహార్‌ను లాంఛనంగా ప్రారంభించారు. మూడంతస్తుల్లో దీనిని నిర్మించారు. లిఫ్ట్, విశాలమైన పార్కింగ్ సౌకర్యాలు ఉన్నాయి. రోజూ ఉదయం 7 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం ఐదు నుంచి 8 గంటల వరకు తెరిచి ఉంటుంది. ప్రవేశ రుసుము లేదు. ఇక్కడ ధ్యానం, బుద్ధ ప్రవచనాలు నిర్వహిస్తారు. పర్వదినాలు, పండుగ వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. దేశ, విదేశాల నుంచి బౌద్ధులు ఇక్కడికి వస్తుంటారు. ధ్యానం చేసుకోవడానికి ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయి.

వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి రాక

వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని విహార్ ప్రతినిధి చేతన్ తెలిపారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని, పుస్తకావిష్కరణకు, సందేశం అందించటానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. భక్తుల కోసం వసతులు ఏర్పాటుచేసినట్టు తెలిపారు.



రేలంగి నరసింహారావును సత్కరిస్తున్న అతిథులు

రేలంగి నరసింహారావుకు దాసరి పురస్కారం

రవీంద్రభారతి, మే 21 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, దాసరి నారాయణరావులు తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయులని వక్తలు అభివర్ణించారు. మంగళవారం రవీంద్రభారతిలో సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఫౌండేషన్, శ్రీభారతి మ్యూజిక్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్, ఏఎన్నాఆర్, కృష్ణ, దాసరి నారాయణరావులకు స్వరనీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావుకు దాసరి నారాయణరావు పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా హాజరై పురస్కార గ్రహీత రేలంగి నరసింహారావును ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఎన్టీఆర్, ఏఎన్నార్, దాసరిలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో సీల్‌వెల్ అధినేత బండారు సుబ్బారావు, సీనియర్ జర్నలిస్టు మహ్మద్ రఫీ, కుసుమ భోగరాజు, రామకృష్ణ, గాయని వేమూరి మంజుల పాల్గొన్నారు. సభకు ముందు ప్రముఖ గాయని ఆమని నేతృత్వంలో నిర్వహించిన సీల్‌వెల్ సుస్వరాలు ప్రేక్షకుల్ని అలరించాయి. చక్కటి గీతాలాపనతో సినీ ప్రముఖులకు స్వరనీరాజనం పలికారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలి

బర్కత్‌పుర, మే 21 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని 11 యూనివర్సిటీల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ (సీ) తెలంగాణ స్టేట్ డిమాండ్ చేసింది. 7వ వేతన సవరణను అమలు చేయాలని కోరింది. మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏ.పరుశురామ్, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఢీకొండ తిరుపతి, డాక్టర్ నిరంజన్, వర్కింగ్ ప్రెసిడెంట్లు డాక్టర్ జితేందర్‌రెడ్డి, కరుణాకర్ మాట్లాడారు. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ భీమయ్య, డాక్టర్ శ్యామ్‌సుందర్, డాక్టర్ రామకృష్ణయ్య పాల్గొన్నారు.

అడ్డగుట్టలో ట్రాఫిక్ అస్తవ్యస్తం



అడ్డగుట్ట చౌరస్తాలో ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిన వాహనాలు



ట్రాఫిక్‌లో ఎటుపోవాలో అర్థంకాని పరిస్థితిలో వాహనదారులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో అడ్డగుట్ట చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా తయారైంది. అడ్డగుట్ట చౌరస్తాలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐసీఐఎల్, లాలాపేట్, తార్నాక, హనుమాన్‌పేట్, మల్కాజిగిరి నుంచి వెళ్లే వాహనదారులు సికింద్రాబాద్ వైపు వెళ్ళాలంటే తుకారాంగేట్ అడ్డగుట్ట మీదుగా వెళ్ళాల్సి వస్తుంది. స్కూలు, ఉద్యోగాలకు వెళ్లే వాహనదారులు అడ్డగుట్ట చౌరస్తా వచ్చేసరికి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. అడ్డగుట్ట చౌరస్తాలో ఉదయాన్నే ఒకేసారి స్కూళ్లకు, వృత్తి, ఉద్యోగాలకు వెళ్లేవారు అధికంగా ఉండడంతోపాటు ఈ సమయంలోనే ఇసుక లారీలు రాకపోకలు సాగించడంతో వాహనదారులు హైరాన పడుతున్నారు.

అడ్డగుట్ట చౌరస్తాలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటలకు వరకు ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కానిస్టేబుల్‌ను నియమించాలి



అడ్డగుట్ట చౌరస్తాలో ఉదయం వేళలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుండటంతో సమయానికి వృత్తి ఉద్యోగాలకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటలవరకు ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను నియమించాలని, ఆ నాలుగు ఐదు గంటలు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూస్తే బాగుంటుంది. లేదంటే బడికి వెళ్ళాల్సిన విద్యార్థులు భారీ వాహనాలు అడ్డగుట్ట చౌరస్తాలో ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రిస్తే బాగుంటుంది.

- మహేష్, తుకారాంగేట్

అడ్డదిడ్డంగా ఉన్న వాటిని తొలగించండి

అడ్డగుట్ట, తుకారాంగేట్ బస్టాపులో అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేయడం కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో అడ్డగుట్ట నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనదారులు ఇబ్బందులుపడుతున్నారు. అడ్డదిడ్డంగా పార్కు చేసిన వాహనాలతోపాటు ఫుట్‌పాత్‌లపై తోపుడు బండ్లను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు చెబుతున్నారు.